క్లుప్తంగా

ఆర్థిక సహాయం



గౌరినాయుడు భార్యకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందజేస్తున్న ఎన్టీఆర్ వైద్య సేవ యూనియన్ నాయకులు

బొబ్బిలిరూరల్: బొబ్బిలి సీహెచ్‌సీలో ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఆరోగ్యమిత్రగా విధులు నిర్వర్తిం చిన పక్కి గ్రామానికి చెందిన శీర గౌరినాయుడు గత నెలలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఆయన కుటుం బానికి సహచర ఉద్యోగుల పాటు జిల్లాలోని ఎన్టీఆర్ వైద్య సేవలో పనిచేస్తున్న సిబ్బంది యూనియన్ తరపున రూ.71 వేల ఆర్థిక సహాయం అందించారు. నగదును పోస్టా ఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్‌ను ఆయన భార్య సరస్వతికి అందజేశారు. యూనియన్ నాయకులు రాంబాబు, శంకర రావు,విఠల్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలే నిజమైన హీరోలు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

బొబ్బిలిరూరల్: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణం పోసిన వారే నిజమైన హీరోలని రోటరీక్లబ్ జిల్లా చైర్మన్ జేసీ రాజు అన్నా రు. మండలంలోని కోమటిపల్లి తాండ్రపాపారాయ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రక్తదానంపై రోటరీక్లబ్ ఆధ్వ ర్యంలో బుధవారం అవగాహన కల్పించారు. అతిథిగా హాజరైన జేసీ రాజు మాట్లాడుతూ రక్త దా నం ప్రాణదానంతో సమానమన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. రోటరీ యూత్ చైర్ డేవిడ్ విక్టర్, ఎస్.తారకరాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బేబి నాయన

తెర్లాం: మండలంలోని లింగాపురం-అంట్లవార గ్రామ బీటీరోడ్డు పనులకు బొబ్బిలి ఎమ్మెల్యే బేబి నాయన బుధవారం శంకుస్థా పన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ రోడ్డు నిర్మాణానికి నాబార్డు నిధుల నుంచి రూ.2.40 కోట్లు మంజూరు చేశామని చెప్పారు.పనులను త్వరితగతిన పూర్తి చేయా లని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. బుడా చైర్మన్ లక్ష్మునాయుడు, ఏఎంసీ చైర్మన్ వెంకటనాయుడు, మండల అధికారులు పాల్గొ న్నారు.


ఆక్రమణల తొలగింపునకు శ్రీకారం



ఆక్రమణల తొలగింపు పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ సులోచనరాణి, సీఐ నారాయణరావు

రామభద్రపురం: అంతర రాష్ట్ర కూడలైన మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణల తొలగింపునకు అధికారులు బుధవారం శ్రీకారం చుట్టారు. తహసీల్దార్ సులోచనరాణి, సీఐ కె.నారాయణరావు, ఎస్ఐ వి ప్రసాద రావు, ఆర్అండ్‌బీ జేఈఈ ప్రణయ దగ్గరుండి జేసీబీతో రోడ్డు ఎడ్జ్ నుంచి 20 అడుగుల వరకు ఆక్రమణలు తొలగింపునకు చర్యలు తీసుకు న్నారు. దుకాణదారులు సహకరించడంతో ఆక్రమణల తొలగింపు ప్రశాంతంగా సాగింది.

మద్యం దుకాణాల్లో తనిఖీలు



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి శ్రీనాథుడు

బొబ్బిలి: పట్టణంలోని పలుమద్యం దుకాణాల్లో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాథుడు బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇటీవల పట్టణంలోని పలు మద్యం దుకాణాల్లో మంచి బ్రాండ్లు దొరకడం లేదనీ, బార్లలో మాత్రం అవే బ్రాండ్లను అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న ఆరోప ణలు రావడంతో ఆయన ఇక్కడి దుకాణాల్లో స్టాక్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. దుకాణాల్లో అన్ని బ్రాండ్ల మద్యం ఉండాల్సిందేనని వ్యాపారులకు సూచించారు. ఆయన వెంట సీఐ పి.చిన్నంనాయుడు తదితరులున్నారు.

ఖరీఫ్ నాటికి బాగుపడేనా..?

- మరమ్మతులకు నోచుకోని వీఆర్ఎస్ కాలువలు
- ప్రారంభం కాని పూడిక, తుప్పల తొలగింపు పనులు
- నిర్వహణా లోపంతో స్వరూపం కోల్పోతున్న కాలువలు
- ఖరీఫ్ పంటలకు ప్రశ్నార్థకంగా మారిన సాగునీటి సరఫరా



గోపాలరాయుడుపేట గ్రామం వద్ద తుప్పలు, డొంకలతో వీఆర్ఎస్ కుడి ప్రధాన కాలువ

బొబ్బిలిరూరల్: మక్కువ మండలంలోని వెంగళ రాయసాగర్(వీఆర్ఎస్) ప్రాజెక్టు నుంచి బొబ్బిలి మండల శివారు గ్రామాలకు సాగునీరందించే కుడి ప్రధాన కాలువ, పిల్ల కాలువలు నిర్వహణా లోపంతో స్వరూపాన్ని కోల్పోతున్నా యి. కుడి ప్రధాన కాలువలో ఏపుగా తుప్పలు, డొంకలు పెరగడంతో అక్కడ కాలువ కనిపించడం లేదు. జూన్ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్నా ఇరిగేషన్ అధికారులు ఇంతవరకు కుడి ప్రధాన కాలువ, పిల్ల కాలువల్లో పూడిక, తుప్పలు తొలగించే పనులు చేపట్టలేదు. దీంతో మండలానికి వీఆర్ఎస్ నుంచి ఖరీఫ్ పంటలకు సాగునీరందడం కష్టమేనన్న అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కోమటిపల్లి, లింగాలవల స, కింతలివానిపేట తదితర గ్రామాల్లోని సుమారు 7,500 ఎకరాలకు సాగునీరందించాల్సిన వీఆర్ఎస్ కుడి ప్రధాన కాలువ పూడికతో నిండి పోయింది. కాలువల నిర్వ హణ, మరమ్మతులకు ప్రభుత్వం ఇప్పటికే సుమారు రూ. 50 లక్షలు మంజూరయ్యాయని, అయినా పను లు మాత్రం జరగడం లేదని రైతాంగం విమర్శిస్తున్నారు. గోపాలరా యుడుపేట వద్ద వీఆర్ఎస్ కుడి ప్రధాన కాలువ పూర్తి స్వరూపాన్ని కోల్పోయింది.అక్కడి నుంచే ఎడమ వైపు సీతయ్యపేట తదితర గ్రామాలకు వెళ్లే సాగునీటి పిల్ల కాలువలు కుచించుకు పోగా సిమ్మెంట్ లైనింగ్ కోల్పోయాయి. ఇలాంటి కాలువల్లో నీరు విడిచిపెడితే శివారు పొలాలకు నీరు పారే పరిస్థితి కనిపించడం లేదు. ఇరిగేషన్ అధికారులు స్పందించి కాలువకు మరమ్మతులు చేయించి ఖరీఫ్‌కి పూర్తిస్థాయిలో సాగునీటిని అందించాలని రైతులు కోరుతున్నారు.



లైనింగ్ పాడైన సీతయ్యపేట గ్రామ పొలాలకు నీరందించే పిల్ల కాలువ

మహిళలు,బాలికల రక్షణకు ప్రత్యేక చర్యలు

- డీఎస్పీ భవ్యారెడ్డి



మాట్లాడుతున్న డీఎస్పీ భవ్యారెడ్డి

రామభద్రపురం: మహిళలు,బాలికల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు డీఎస్పీ భవ్యారెడ్డి తెలిపారు.స్థానిక పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల కేంద్రాల్లోని బస్ స్టేషన్లు,గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు బ్లాక్ స్పాట్‌లు గుర్తించి ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తున్నామని, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితులు ఫోన్ చేసి లాటరీ తగిలిందని ,మీకు బహుమతి వచ్చిందని, మీ ఖాతా నంబర్ చెప్పండని అడిగినా, లింక్ పంపించి దానిని ఓపెన్ చేయండని చెప్పినా అలా చేయవద్దన్నారు. అటువంటి ఫోన్ కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. ఆయన వెంట సీఐ కె నారాయణరావు,ఎస్ఐ వి.ప్రసాదరావు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు



వాహన తనిఖీలు చేస్తున్న ఎస్ఐ షేక్ శంకర్

వంగర: మండల కేంద్రంతో పాటు, మగ్గూరు, మడ్డువలస జంక్షన్లలో ఎస్ఐ షేక్ శంకర్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వాహన చోదకుల లైసెన్స్, వాహన పత్రాలను పరిశీలించారు. వాహన పత్రా లు లేనివారికి అపరాధ రుసుం విధించారు. మద్యం, గంజాయి, నాటుసారా వంటి మత్తు పదార్థాలు వాహనాల్లో తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి



నినాదాలు చేస్తున్న కార్మికులు

రాజాం సిటీ: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ఉపాధితో కూడిన సమగ్రమైన చట్టం చేయాలని కార్మిక నేత సీహెచ్.రామ్మూర్తినాయుడు డిమాండ్ చేశారు. స్థానిక వైఎస్సార్ పార్కు వద్ద బుధవారం కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను కార్మికులంతా జయప్రదం చేయాలని కోరారు. అసంఘటిత రంగంలో కలాసీ, హమాలీ, రిక్షా, ఆటో తదితర రంగాల్లో కోట్లాది మంది కార్మికులు పనిచేస్తున్నా రని, వీరందరికీ ఎటువంటి భద్రతాలేదని అన్నారు. రోజువారీ కూలితో కుటుంబా న్ని పోషించుకుంటున్నారని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కానీ, కార్మిక చట్టాలు కానీ అమలు కావడం లేదని వాపోయారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసంఘటిత రంగ కార్మికులకు సమగ్రమైన చట్టం తెస్తామని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ చట్టం పునరుద్ధరిస్తామని, కార్మికులకు సంక్షేమం అందించ డంలో ముందుంటామని గొప్పలు చెప్పిన ప్రస్తుత ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కార్మిక నాయకులు చిరం జీవి, రమణ, రాంబాబు, నారాయుడు, పోలినాయుడు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప ఆలయ ప్రతిష్ఠోత్సవం



అయ్యప్పస్వామిని దర్శించుకుంటున్న ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే మురళీమోహన్

రేగిడి: మండల పరిధిలోని పోరాం గ్రామంలో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి ఆలయ ప్రతిష్ఠోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులతో వేద పండితులు ప్రత్యేక పూజలు చేయించారు. అయ్యప్ప స్వామివారిని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ దర్శిం చుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ పంపిణీ చేస్తున్న సత్యసాయి భక్తులు

రాజాం సిటీ: స్థానిక బాబానగర్‌లోని సత్యసాయి భక్తులు బుధవా రం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి ఎండల దృష్ట్యా బాటసారులు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశామని భక్తులు తెలిపారు.

కారు బోల్తా ..



బోల్తాపడిన కారు

రామభద్రపురం: అధికారులతో కలిసి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు బుధవారం ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది.ఎనుబొరువు నుంచి మండల కేంద్రం రామభద్రపురం వస్తుండగా మార్గం మధ్యలో కారు బోల్తా కొట్టింది. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. చిన్నచిన్న గాయాల పాలైన తిరుపతిరావు స్థానికుల సహాయంతో ప్రాథమిక చికిత్స చేయించుకుని ఇంటికి వెళ్లి పోయారు.

వైభవంగా పైడితల్లమ్మ అనుపోత్సవం



ఉజ్జిడి రథంపై తిరుగుతున్న పూజారులు

బాడంగి: వాడాడ గ్రామంలో నాలుగురోజుల పాటు నిర్వహించిన పైడితల్లమ్మ పండగ బుధవారం అనుపోత్సవంతో ముగిసింది. మంగళవారం అర్ధరాత్రి వరకు ఘటాలను ఊరేగించారు. పూజారులు,జన్నివారు, అమ్మవార్లు పూనిన మహిళలు బుధవారం తెల్లవారుజామున ఘటాలను చావిడిలో దించారు. ఉదయం ఉజ్జిడి బండి, చుక్కలచురగొయ్యపై పూజారులు తిరిగారు. అనంతరం పూజారులు, గ్రామస్తులు కలిసి ఘటాలతో అమ్మవారి గుడికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులు బంధువులు, స్నేహితులతో కలిసి భోజనాలు చేశారు.

ఇంటర్వ్యూలు వాయిదా

బాడంగి: ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఈనెల 16న నిర్వహించాల్సిన ఇంట ర్వ్యూలను వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ బుధవారం ప్రకటించా రు. మండలానికి ప్రభుత్వం 16 యూనిట్లు కేటాయించిందని, మొత్తం వంద మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మళ్లీ ఇంట ర్వ్యూల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత తేదీని తెలియజేస్తామని స్పష్టం చేశారు.

భారీ వర్షం...



వంగర: మగ్గూరు వద్ద విద్యుత్ లైన్‌పై పడిన చెట్టు కొమ్మలను తొలగిస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది



రాజాం సిటీ: శ్రీకాకుళం రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు

రాజాం సిటీ/ వంగర: ఉదయం నుంచి ఎండతీవ్రతతోపాటు ఉక్కపోతతో అల్లాడిన రాజాం పట్టణ, రాజాం, వంగర మండలవాసులకు బుధవారం సాయంత్రం కురిసిన వర్షం ఊరటనిచ్చింది. ఒక్కసారిగా మేఘావృతమై ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. రాజాం పట్టణంలోని శ్రీకాకుళం రోడ్డు, పాలకొండ రోడ్డు జలమయమ్యాయి. శ్రీకాకుళం రోడ్డులో కాలువ అస్తవ్యస్తంగా ఉండడంతో మురుగునీరు, వర్షపు నీరు కలిసి రోడ్డుపై ప్రవహించాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వంగర మండలంలోని మగ్గూరులో విద్యుత్ లైన్ పై చెట్టు పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరా యం కలిగింది. విద్యుత్ శాఖ ఏఈ వేమిరెడ్డి సాంబశివరావు ఆధ్వర్యంలో విద్యుత్ లైన్ మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

నవధాన్యాల సాగుతో నేలతల్లి బాగు



నవధాన్యాల కిట్లు పంపిణీ చేస్తున్న ఏఓ మురళీకృష్ణ

రేగిడి: ప్రకృతి వ్యవసాయ విధానంలో నవ ధాన్యాలు సాగు చేసి నేలతల్లిని బాగు చేయవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం ఎస్ఎఫ్ఎంటీ పద్మ అన్నారు. మండల కేంద్రంలో రైతులకు నవధాన్యాల సాగుపై బుధవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుంపజాతి, పచ్చిరొట్ట, పప్పుజాతి, తీగజాతి, ఆకుకూరలు, కాయకూరలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, సుగంధ ద్రవ్యాలు, తృణధాన్యాలను నవధాన్యాలు అంటారని చెప్పారు. ఎకరా పొలంలో 12 కిలోలు నవధాన్యాలను చల్లాలని సూచించారు.అనంతరం రైతులకు నవధాన్యాల విత్తన కిట్లు పంపిణీ చేశారు.ఏఓ జి.మురళీకృష్ణ, ఐసీఆర్‌పీలు రవి, వరలక్ష్మి, శ్రీదేవి, రమణ పాల్గొన్నారు.

దుకాణాలు ఖాళీ



రాజాం పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని రైతుబజారులో అద్దె దుకాణాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మొత్తం 38 దుకాణాల్లో ముందువరుసులో ఉన్నవి మినహా మిగతావన్నీ ఖాళీగానే ఉన్నాయి. రైతు బజారు పక్కనే మున్సిపల్ అధికారులు రోజువారీ మార్నింగ్ బజారు ప్రారంభించారు. దీంతో కొనుగోలుదారులు అంతా అక్కడికే వెళ్లిపోతున్నారు. రైతు బజారులో వ్యాపారం లేకపోవడంతో అద్దెలు చెల్లించలేక చిరువ్యాపారులు దుకాణాలను ఖాళీచేసేస్తున్నారు. – రాజాం

ప్రారంభించేది ఎప్పుడు..?



తెర్లాం మండలంలోని గొలుగువలసలో ఐసీడీఎస్ నిధులతో అంగన్‌వాడీ కేంద్రానికి పదేళ్ల క్రితం సొంత భవనం నిర్మించారు. ఫ్లోరింగ్ మినహా భవన నిర్మాణ పనులన్నీ పూర్తయ్యాయి. ఫ్లోరింగ్ పనులు పూర్తి కాకపోవడంతో ఇప్పటి వరకు భవనం ప్రారంభానికి నోచుకోలేదు. వినియోగంలో లేకపోవడంతో భవనం తలుపులు,కిటికీలు పాడవుతున్నాయి. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రం గ్రామంలోని ఓ అద్దె భవనంలో నడుస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి భవనాన్ని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. – తెర్లాం

శిథిలావస్థలో ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్



బొబ్బిలి మండలంలోని సీతయ్యపేట పంచాయతీలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం(ఎస్‌డబ్ల్యూపీసీ)షెడ్ శిథిలావస్థకు చేరుకుంది. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో ఉపాధి హామీ నిధులు రూ.3 లక్షలతో నిర్మించిన ఈషెడ్ పదేళ్లు కాకముందే కూలి పోయే దశకు చేరుకుంది. నిర్వహణ లేకపోవడం, అధికారులు పట్టించుకోక పోవడంతో గోడలు బీటలు వారాయి. చెత్తను తరలించే రిక్షా సైతం మూలకు చేరింది. పారిశుద్ధ్య కార్మికులు చెత్తను ఈ కేంద్రానికి తరలించకుండా ఊరు చివర తగలబెట్టేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు షెడ్‌కు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువస్తారో, లేక కొత్త షెడ్డు నిర్మిస్తారో చూడాలని ఆ గ్రామస్తులు అంటున్నారు. – బొబ్బిలిరూరల్

రోడ్డు పునరుద్ధరణ ఎప్పుడు నాయనా..?



"నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే రహదారి పునరుద్ధరణ చేపడతా" అని ఇంకా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే బేబి నాయన ప్రకటించింది ఈ రహదారి గురించే. అంతే కాదు ఏకంగా నాలుగు మండలాలు,మున్సిపాలిటీకి చెందిన టీడీపీ కార్యకర్తలతో పాదయాత్ర చేసి ప్రజలకిచ్చిన మొదటి హామీ ఇదే..! కానీ ఆయన ఎమ్మెల్యేగా గెలుపొంది ఏడాది కావొస్తున్నా ఈ రహదారికి అతీగతీ లేదు. ఎప్పుడు ఈ రహదారి పునరుద్ధరణ చేపడతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ రోడ్డులేనే ఆలయాలు, ఆస్పత్రులు,కళాశాలలు ఉన్నాయి. నిత్యం వేలాది మంది ప్రయాణించే ఆర్టీసీ కాంప్లెక్స్ –దాడితల్లి కోవెల మధ్య గల ఈ కాలేజ్ రోడ్డు పొడవునా దాదాపు ఓ పది గుంతల వరకూ ఉన్నాయి. – బొబ్బిలి

అడిగిందొకటి.. ఇచ్చిందొకటి..!



వేరే సమాచారమిచ్చిన పత్రాన్ని చూపుతున్న శ్రీనివాసరావు

బొబ్బిలి: పట్టణంలో దురాక్రమణకు గురై లేఅవుట్ వేసిన ప్రాంతానికి సంబంధించిన వివరాలు ఇమ్మని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగితే... అధికారులు వేరే వివరాలు ఇచ్చిన సంఘటన ఇది. పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ ఎదురుగా సర్వే నెంబర్ 635,631లో ఉన్న ఏడెకరాల భూమి గురించి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముద్దల శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టం ద్వారా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. నిర్దీత సమయంలోనే అధికారులు సమాచారమిచ్చారు.కానీ వేరే సర్వే నెంబర్ల గురించి సమాచారం ఇవ్వడంతో దరఖాస్తుదారు విస్తుపోయారు. ఈయన అడిగింది కబ్జాకు గురైన ప్రాంతమైతే అధికారులు ఇచ్చింది మాత్రం పేదలకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఇచ్చిన ఇందిరమ్మ కాలనీ ఇళ్ల స్థలాల సర్వే నెంబర్లు, వాటి వివరాలు. దీంతో ఆయన అవాక్కై మళ్లీ మున్సిపల్ కార్యాలయానికి తరలివెళ్లారు. ఒక రాజకీయ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జినే అధికారులు మోసం చేస్తే సామాన్య ప్రజలు ఒక లెక్కా ? అని ఆయన ప్రశ్నించారు.